# 6

# "రాబోవుచున్న మేలుల ఛాయ"

## (9:1-10:1)

హెబ్రీ పత్రికను లోతుగా గాకున్నా పైపైన చదివినా గాని, ఇది పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన, అనగా మోషే ధర్మశాస్త్రము మరియు క్రీస్తు నిబంధనల మధ్యగల సంబంధమును గురించి చెప్తుంది అని సులభంగానే చెప్పవచ్చు. ఈ సంబంధమును గురించిన అనేక సత్యములను గురించి ఇది చెప్తుంది. (1) క్రొత్త నిబంధన పాత నిబంధన కంటే గొప్పది, అంటే పాత నిబంధన క్రొత్త నిబంధన కంటే తక్కువగా చేయబడింది. (2) పాత నిబంధన తీసివేయబడింది, క్రొత్త నిబంధన మాత్రమే నిలిచియుంది. దీనిలోనే మనమిప్పుడు జీవిస్తున్నాము. (3) పాత నిబంధన నుండి కూడ మనం పాఠములు నేర్చుకోగలం. ఉదాహరణకు, ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశములో ప్రవేశించలేకపోవడం అన్నది క్రైస్తవులు దేవునికి అవిధేయులైతే ఏం జరుగుతుందన్న హెచ్చరికగానుంది.

ఈ పాఠములో రెండు నిబంధనముల మధ్యగల సంబంధమును గురించి మరో సత్యాన్ని మనం నేర్చుకోబోతున్నాము: *పాత నిబంధన క్రొత్త నిబంధన యొక్క ఛాయ.* ఈ విషయమును వివరించే వచనము హెబ్రీయులకు 10:1: "ధర్మశాస్త్రము రాబోవుచున్న మేలుల[1] ఛాయగలదియేగాని ఆ వస్తువుల నిజస్వరూపము గలదికాదు గనుక ఆ యాజకులు ఏటేట ఎడతెగకుండ అర్పించు ఒక్కటే విధమైన బలులు వాటిని తెచ్చువారికి ఎన్నడును సంపూర్ణసిద్ధి కలుగజేయ నేరవు."[2] ధర్మశాస్త్రము అనేది "రాబోవుచున్న మేలుల ఛాయగలది" అన్న సత్యమును చూడబోవుచున్నాము. అలాగే ప్రత్యేకించి హెబ్రీయులకు 9వ అధ్యాయములో ధర్మశాస్త్రము ఏ విధంగా క్రీస్తు నిబంధనను ఛాయవలె చూపించిందన్న విషయాన్ని చూస్తున్నాము.

### "ఛాయ" అంటే ఏమిటి?

ఆత్మావేశుడైన గ్రంథకర్త "ఛాయ" అని చెప్పడంలో దాని అర్థం ఏమిటి? పాత నిబంధన కొన్ని విధములలో క్రొత్తదిగా పిలువబడుతున్న దానికి ముంగుర్తుగా నీడవలె ఉన్నది అని గ్రంథకర్త అభిప్రాయం. ఉదాహరణకు మీరు ఒక ఎత్తైన గోడ ప్రక్కగా నడుస్తున్నప్పుడు ఎవరో వస్తున్నట్లు అడుగుల శబ్దాన్ని మీరు విన్నారు. అది ఎవరో మీరు చూడలేదు. కాబట్టి ఆ వ్యక్తి ఎలా ఉంటాడో, ఆకారం ఏమిటో మీకు తెలియదు. అయితే ఆ గోడ చివర భాగమునకు మీరు చేరుకున్నప్పుడు ఆ వ్యక్తి తాలూకు నీడను మీరు చూశారనుకుందాము. నిజానికి మీరు అతన్ని చూడలేకపోయినను, అతని గురించి మీకు కొంత తెలుస్తుంది. అది అతని నీడనుబట్టే తెలుస్తుంది అలాగే పాత నిబంధన కూడ మొత్తంగా చూస్తే ఇది క్రొత్త నిబంధనకు ముంగుర్తుగా ఉన్నది.

ప్రత్యేకంగా చెప్పాలంటే, ధర్మశాస్త్రపు భావన క్రొత్త నిబంధనకు "ఛాయ" అను వర్ణన మూడు భావనలను యిస్తుంది:

(1) క్రొత్త నిబంధన *ప్రాధాన్యత.* యేసు తన సంఘమును నిర్మించినప్పుడు ఆయన పాత నిబంధనను కాపీ చేయలేదు; అలాగాక, ప్రత్యక్ష గుడారము సంఘము యొక్క నకలు ప్రతిగా ఉన్నది. కాబట్టి ఆ సంఘం, ప్రత్యక్ష గుడారపు నిర్మాణం కంటే ముందే దేవుని మనస్సులో ఉంది.

(2) క్రొత్త నిబంధన యొక్క *శ్రేష్ఠత్వం.* నిజానికి నీడకంటే, నీడనిచ్చు ఆ మూల వస్తువే ఆధిక్యత గలది అనడంలో ఏ సందేహము లేదు.

(3) రెండు నిబంధనల *పోలిక.* ఒక వస్తువు యొక్క నీడ ఖచ్చితంగా అన్ని విధాలుగాను దానినే పోలియుండనక్కర్లేదు గానీ ఆ రెండింటి మధ్య పోలికలు మాత్రం ఉంటాయి. అలాగే పాత నిబంధన క్రొత్త నిబంధనకు ఖచ్చితమైన ప్రామాణకం కాదు గాని, ఇది కొన్ని విషయాలలో కొన్ని పోలికలను మాత్రం కలిగియుంది. (పట్టికను చూడండి.)

### ఏ విధంగా ధర్మశాస్త్రం ఛాయరూపములో ఉన్నది?

ధర్మశాస్త్రము ఏయే విధములలో "రాబోవుచున్న మేలుల ఛాయగలది" అన్న విషయమును చూద్దాము.

| రాబోవుచున్న మేలుల ఛాయ | |
|---|---|
| **ఛాయ రూపము** | **నిజస్వరూపము** |
| **గంగాళము.** పరిశుద్ధ స్థలమునకు వెలుపల ఒక గంగాళము ఉంటుంది. పరిశుద్ధ స్థలములో ప్రవేశించుటకు ముందు యాజకులు ఇక్కడనే కాళ్ళు కడుగుకునేవారు. | **బాప్తిస్మం.** "పరిశుద్ధ స్థలమైన" సంఘంలో ప్రవేశించుటకు ముందు ప్రజలు నీటిలో మునగడం ద్వారా బాప్తిస్మం పొంది తమ పాపములను కడిగి వేసుకునేవారు. |
| **దహనబలి పీఠము.** పరిశుద్ధ స్థలమునకు వెలుపల జంతువులను అర్పించుటకు. | **స్వత్యాగం.** క్రైస్తవులు జంతువులను గాక తమను తామే బలిగా అర్పించుకోవాలి (రోమీయులకు 12:1, 2). |
| **యాజకులు.** ధర్మశాస్త్రము ప్రత్యేక గోత్రపువారు మాత్రమే యాజకులుగా ఉండాలి. | **క్రైస్తవులు.** ప్రతి క్రైస్తవుడూ యాజకుడే (1 పేతురు 2:5, 9). |
| **పరిశుద్ధ స్థలం.** ప్రత్యక్ష గుడారములో ఇది ఉంటుంది. కేవలం యాజకులే ఇందులో ప్రవేశించాలి. | **సంఘం.** క్రీస్తు చేత కొనబడిన "పరిశుద్ధ స్థలం" సంఘం. ఇందులో "యాజకులు" (క్రైస్తవులు) ఆరాధించుతారు. |
| **దీపస్తంభము.** పరిశుద్ధ స్థలంలో ఉండే దీపస్తంభము లోపలి భాగంలో వెలుతురునిస్తుంది. | **దేవుని వాక్యం.** దేవుని వాక్యమైన పరిశుద్ధ గ్రంథం సంఘానికి వెలుగై దిశానిర్దేశం చేస్తుంది. |
| **రొట్టెల బల్ల.** పరిశుద్ధ స్థలంలో ఇది ఉంటుంది. | **ప్రభువు బల్ల.** సంఘంలో మనం "ప్రభువు బల్లలో పాలుపొందుతాము" (1 కొరింథీ. 10:21). |

| | |
|---|---|
| **ధూపార్తి.** పరిశుద్ధ స్థలంలోని ధూపార్తినుండి వచ్చిన ధూపము అతి పరిశుద్ధ స్థలంలోనికి వెళ్తుంది. | **ప్రార్థన.** ప్రార్థన దేవుని సన్నిధిలోకి చేరుతుంది కాబట్టి ఇది ధూపముతో (ప్రకటన 5:8) పోల్చబడింది. |
| **తెర.** పరిశుద్ధ స్థలము మరియు అతి పరిశుద్ధ స్థలమునకు మధ్య, ఒక తెర ఉంటుంది. | **శరీరం.** (చూడు హెబ్రీ. 10:19, 20.) సంఘము మరియు పరలోకమును వేరుపరిచే "తెర" శరీరం. |
| **అతి పరిశుద్ధ స్థలం.** ఇది ప్రత్యక్ష గుడారపు అంతర్భాగం. ఇక్కడ దేవుడు తన ప్రజలను కలుసుకున్నాడు. ప్రధాన యాజకుడికి మాత్రమే ఇందులోకి ప్రవేశం ఉంది. | **పరలోకం.** క్రీస్తు పరలోకమునకు వెళ్ళి, మనమూ అక్కడకు వెళ్ళుటకు మార్గం సుగమం చేశాడు. అక్కడ మనం దేవుని సన్నిధిలో ఉంటాము. |
| **ప్రధాన యాజకుడు**. పాత నిబంధన ప్రకారం ప్రధాన యాజకుడు సంవత్సరానికొకసారి అతి పరిశుద్ధ స్థలంలో ప్రవేశిస్తాడు. | **క్రీస్తు.** మన ప్రధాన యాజకుడైనక్రీస్తు ధర్మశాస్త్రములోని యాజకులందరికంటే గొప్పవాడు. ఆయన తన స్వరక్తమును తీసుకుని పరలోకంలో ఒక్కసారే ప్రవేశించాడు. |
| **జంతు రక్తము.** ధర్మశాస్త్ర ప్రకారం పాపములకు పరిహారం జంతు రక్తమే. | **క్రీస్తు రక్తం.** సిలువలో తను కార్చిన రక్తముద్వారా పాపములకు ఒక్కసారే పరిహారం చేశాడు. |

పాత నిబంధన యొక్క అర్పణల విధానం. యేసు క్రీస్తుని అర్పణకు – "రాబోవుచున్న మేలుల ఛాయ" అని హెబ్రీయులకు 9:1–14లో మనం నేర్చుకున్నాము.

రాబోవు చర్చకు తగిన ఏర్పాటును చేస్తూ గ్రంథం యొక్క అసలు పాఠకులకు ప్రత్యక్ష గుడారపు స్వరూపాన్ని గురించి 9:1–5లో మాటలు గుర్తు చేస్తున్నాయి. ఈ స్వరూపం యిలా ఉంటుంది (1) పరిశుద్ధ స్థలం; (2) పరిశుద్ధ స్థలంలోని వస్తువులు అనగా దీపస్తంభము, బల్ల, మరియు రొట్టె; (3) అతి పరిశుద్ధ స్థలము; (4) అతి పరిశుద్ధ స్థలంలోని ధూపార్తి[3] మరియు నిబంధన మందసము (అందులోని వస్తువులు), దీని మీదుగా కెరూబులు ఉన్న కరుణా పీఠము.

9:5 ప్రకారం, ఈ వస్తువుల ప్రాముఖ్యతను గురించి ఇంకా ఎంతో చెప్పవచ్చు. అయితే ఈ పాఠములో పాత నిబంధన క్రొత్త నిబంధనకు ఎలా ఛాయగా ఉందన్న విషయాన్ని మన వాక్య భాగం చెప్తుందో దాన్ని చూద్దాము. ఈ రెండింటి మధ్య పోలికలకు తరువాత పేజీలోని చిన్న పట్టికను చూడండి.

ప్రత్యక్ష గుడారము యొక్క వస్తువుల వివరణను 9వ అధ్యాయం తెలియజేయడంలేదు. వీటి గురించి పేర్కొన్న తరువాత, 9:6–10లో ఛాయయైన ధర్మశాస్త్రపు బలులపై విషయం దృష్టించబడింది.

**బల్యర్పణల విధానంలో ఏం జరిగింది?**

ధర్మశాస్త్ర సమయంలో యాజకులు పరిశుద్ధ స్థలంలోకి తరచూ వెళ్ళేవారు (9:6).

ఇక్కడ కాసేపు ఆగి క్రైస్తవులందరూ యాజకులు అని దేవునికి బల్యర్పణలను అర్పించవలసిన బాధ్యత ఉందని మనం గుర్తుంచుకోవాలి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగింపబడేంతవరకు అతి పరిశుద్ధ స్థలములో ప్రవేశించు మార్గము బయలుపరచబడలేదని 8, 9 వచనాలు తెలియజేస్తున్నాయి. ధర్మశాస్త్ర సమయంలో పరలోక మార్గము ఇంకనూ తెరువబడలేదు. ప్రధాన యాజకుడు మాత్రమే సంవత్సరానికి ఒకసారి పాపములకు పరిహారం చేయుటకు జంతు రక్తముతో అతి పరిశుద్ధ స్థలంలో ప్రవేశిస్తాడు (9:7).

ఈ బల్యర్పణలకు సంబంధించి ఏ సమస్య ఉంది? ఈ బల్యర్పణలు పాపములను తీసివేయలేక పోతున్నాయి కాబట్టి అవి అసంపూర్ణములు అని 9 మరియు 10 వచనాలు తెలియజేస్తున్నాయి ("ఇవి ఆరాధకుని సంపూర్ణునిగా చేయలేకపోతున్నాయి").

9:11–14లో మన గమనం ఛాయనుండి నిజస్వరూపము అయిన లేవీ అర్పణల నెరవేర్పునకు మార్చబడింది.[4]

**ఇప్పుడేం జరుగుతుంది?**

ఇప్పుడు ధర్మశాస్త్రం గతించిపోయింది, ప్రజలు దేవుని ఆరాధించే విధానంలో ప్రముఖ మార్పులు చోటు చేసుకున్నాయి. (1) ధర్మశాస్త్ర ప్రకారం, ఒక ప్రధాన యాజకుడుంటాడు; ఈనాడు క్రీస్తు మనకు ప్రధాన యాజకుడుగా ఉన్నాడు (9:11). (2) ధర్మశాస్త్రములో ప్రత్యక్ష గుడారము ఉండేది; ఇప్పుడు మనకు పరిపూర్ణమైన గుడారము ఉంది (9:11). (3) మోషే కాలములో పరిశుద్ధ స్థలం ఉండేది (9:12లోని "పరిశుద్ధ స్థలం" నిజానికి అతి పరిశుద్ధ స్థలమును సూచిస్తుంది). యేసు పరిశుద్ధ స్థలంలో అనగా పరలోకంలో ప్రవేశించాడు. (4) ధర్మశాస్త్రంలో పాపముల నిమిత్తం బలులు అర్పింపబడేవి కానీ క్రొత్త నిబంధనలో క్రీస్తు రక్తమే అర్పణ (9:12). (5) ఇదివరకటి కాలంలో బలులు మాటిమాటికి జరుగుతుండేవి. కానీ ఇప్పుడు క్రీస్తు "ఒక్కసారే" బలిని అర్పించాడు (9:12).

*ఏ ఫలితాలననుసరించి?* క్రీస్తు అర్పణను బట్టి, నిత్యత్వ విమోచన సాధ్యమైంది (9:12). పాత నిబంధన దాని విధిని నెరవేర్చింది (ఆచార శుద్ధత; 9:13), కానీ క్రొత్తనిబంధన దాని విధులన్నిటిని నెరవేర్చింది (నిజమైన శుద్ధి; 9:14). క్రీస్తు సంపూర్ణ బలి యొక్క మరో ఫలితం, మనం "జీవము గల దేవుని సేవించుచున్నాము" (9:14).

## నిబంధనను స్థిరపరచుట

పాత నిబంధన క్రొత్త నిబంధన యొక్క ఛాయాస్వరూపము అని చెప్పే మరో విధానం హెబ్రీయులకు 9:15–21లో కనబడుతుంది. ఈ వచనాలతో పాత నిబంధనను స్థిరపర్చడం అనేది క్రొత్త నిబంధనను స్థిరపర్చడము యొక్క ఛాయగా కనబడుతుంది.

జంతువుల రక్తము చేయలేని దానిని క్రీస్తు రక్తము చేయగలిగింది. ఇది శరీరములను గాక మనస్సాక్షిని శుద్ధిచేస్తుంది. మరి ఇంకో విధంగా ఇది ప్రభావితమైంది? 9:15 ప్రకారం, మొదటి నిబంధన కాలములో జరిగిన అపరాధముల నుండి విమోచనమును ఇది కలుగజేస్తుంది అలాగే క్రొత్త నిబంధనకు క్రీస్తుని మధ్యవర్తినిగా చేస్తుంది.

క్రొత్త నిబంధనకు యేసు మధ్యవర్తిత్వమునకు యేసు మరణమునకు సంబంధం ఏమిటి? వీలునామా వ్రాసినవాని మరణం దానిని ఎలా చెల్లుబాటు చేస్తుందో అలాగే యేసుని మరణం

ఆ నిబంధనను చెల్లుబాటు చేస్తుంది (9:16, 17).[5]

ఈ విషయమును అర్థం చేసుకోవడానికి పాత నిబంధన సంగతులను పునః సమీక్షించుదాము. మొదటి నిబంధన రక్తముచేత స్థిరపరచబడింది (9:18–21). నిర్గమకాండములో పేర్కొనబడిన ప్రకారం, ప్రజలు దేవునితో నిబంధన చేసుకున్నారు (నిర్గమకాండము 19). తరువాత దేవుడు ఆజ్ఞలను ఇచ్చాడు (నిర్గమకాండము 20–23). ధర్మశాస్త్రం ప్రజలకు చదివి వినిపించబడింది. వారు దానిని అనుసరించుటకు ఒప్పుకున్నారు. తరువాతదిగా, నిబంధన అంగీకరించబడిందనుటకు సూచనగా, ప్రజల మీద రక్తం చల్లబడింది (నిర్గమకాండము 24:8). ఈ పనితో నిబంధనకు మెరుగులు దిద్దబడ్డాయి. అప్పటినుండి దేవుడు ప్రజలు నిబంధన చేత సంబంధములోకి తేబడ్డారు. అదే విధంగా రక్తం చేత కొనబడిన నిబంధనలో మనం ఇప్పుడున్నాము (చూడు మత్తయి 26:28). సిలువలో క్రీస్తుని మరణం ద్వారా ఆయన రక్తం చేత క్రొత్త నిబంధన స్థిరపరచబడింది.

తరువాత భాగంలో, హెబ్రీయులకు 9:21–28లో పాత నిబంధన యొక్క శుద్ధత క్రొత్త నిబంధన శుద్ధతకు ఛాయా రూపముగానుంది అని నేర్చుకున్నాము.

మొదటిగా, పాత నిబంధనలో ప్రత్యక్ష గుడారములోని ఉపకరణముల శుద్ధతలో రక్తమును ప్రోక్షించేవారని, రక్తము లేకుండా శుద్ధత సాధ్యంకాదని 21 మరియు 22 వచనాలు తెలియజేస్తున్నాయి.

రెండవదిగా, ప్రత్యక్ష గుడారములోని ఉపకరణములు పరలోకపు వస్తువులను పోలియున్నది (9:23). ఏది నిజస్వరూపములు? క్రొత్త నిబంధన విషయములు – ఉదాహరణకు, సంఘం, ఆరాధన.

మూడవదిగా, అసలు శుద్ధతను అందించే గొప్ప బలులను గురించి మనం చెప్పబడ్డాము. పాత నిబంధన బలులు క్రొత్త నిబంధనా సంపూర్ణ బలులతో ఏ విధంగా పోలి, భేదంగలవైయున్నావో పట్టికలో చూడండి.

మన వాక్య భాగం యొక్క పాఠం ఏమిటి? మనకు మేలైన నిబంధన ఉంది. ఇందులో మనం మేలైన అర్పణల చేత శుద్ధీకరించబడుతున్నాము. కాబట్టి మనం దీన్ని విస్మరించకూడదు. (ప్రత్యేకించి, దీని మొదటి పాఠకులు యూదా మతమునకు తిరిగి వెళ్ళకూడదు) అంతేగాక, మనం కృతజ్ఞత కలిగియుండాలి. మనం ఎరిగియున్న దాన్నిబట్టి మనం మోషే ధర్మశాస్త్రమునసరించి జీవించనందుకు మనం సంతోషించాలి. మన నిమిత్తం మరణించి తన స్వరక్తమును పరలోకమునకు తీసుకువెళ్ళిన గొప్ప ప్రధానయాజకుడు మనకు ఉన్నందుకు మనం దేవునికి కృతజ్ఞత కలిగియుండాలి. మనకు అనుగ్రహింపబడిన రక్షణను బట్టి మనం ఆనందించాలి.

## ముగింపు

27, 28 వచనాలు ముగింపు 9వ అధ్యాయమునకు సరైనది. యేసుని అనుభవమును వివరించుటకు మానవ అనుభవం ఇయ్యబడింది. మనిషికి మరణం తప్పదు, తరువాత తీర్పు ఉంటుంది. అలాగే, యేసు చనిపోయాక తీర్పు రాబోతుంది (ఆయన రెండవ రాకడ సమయంలో). ఆయన రాకను ఎరిగి, ఆయన విశ్వాసులు "ఆసక్తిగా ఎదురుచూడాలి." ఆయన రాకడకు ఆసక్తిగా నీవు ఎదురు చూస్తున్నావా?

సూచనలు

[1]"రాబోవుచున్న మేలులు" అనుమాట క్రొత్త నిబంధనను గురించినదే! పాత నిబంధన నుండి చూస్తే "మేలులు" ఇంకనూ రావాల్సి ఉంది; మన కోణం నుండి చూస్తే అవి వచ్చియున్నాయి. మనకు అవి వచ్చియున్నాయి. [2]ధర్మశాస్త్రం ఛాయ అని చెప్పే ఇతర వాక్యభాగాలు 9:9, 11, 23, 24. [3]నిజానికి ధూపార్తి పరిశుద్ధ స్థలంలో ఉంటుంది. కానీ ఇక్కడ ఇది అతి పరిశుద్ధ స్థలంలోనున్నట్లు కనబడుతుంది. ఎందుకంటే ధూపము అతి పరిశుద్ధ స్థలంలోకీ వెళ్తుంది. [4]రెండు నిబంధనలలో అర్పణ ఎవరు అర్పించేవారు (11 వ.), ఎక్కడ అర్పింప బడేది (11 వ.), పలురకాల అర్పణలు (12 వ.). అర్పణల ప్రభావం (9బి, 13–15) లను గూర్చి వాటి మధ్యనున్న తేడాలను గుర్తించండి. [5]9:16, 17లోని "నిబంధన" అను పదం దేవుడు ఇశ్రాయేలుతో చేసిన నిబంధన లేక ఒప్పందమును సూచిస్తుంది. ఇదే పదం "ఒడంబడిక" లేదా "వీలునామా" అన్న అర్థంలోను కనబడుతుంది. హెబ్రీ పత్రికలోని ఈ పదం సాధారణంగా "నిబంధననే" సూచిస్తుంది కానీ ఇక్కడ "ఒడంబడిక," "వీలునామా" అన్న అర్థానిస్తుంది.

| **క్రొత్తది (నిజస్వరూపము)** | **పాతది (ఛాయారూపము)** |
|---|---|
| క్రీస్తు ప్రవేశించాడు (9:24). | ప్రధాన యాజకుడు ప్రవేశించాడు (9:25). |
| నిజమైన దాని పోలిన హస్తకృతమైన గుడారము (9:24). | నిజమైన గుడారము (9:24). |
| ఒక్కసారే (9:12, 28). | మాటి మాటికి (9:25; 10:1). |
| క్రీస్తుని స్వరక్తము చేత (9:26). | అతనిదికాని రక్తము (9:25). |

***పాత నిబంధన బలులలో క్రొత్త నిబంధన బలి ఛాయా రూపంలో సూచించబడింది***